
సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

సీఎం గారు... మా ఏరియా సమస్యలు తీర్చండి

హైదర్‌నగర్,డిసెంబరు19 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో సమస్యలు, అభివృద్ధి పనులపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి మూసాపేట ఆంజనేయనగర్ సర్కిల్, వసంతనగర్ గోకుల్‌చౌరస్తానుంచి వసంత విహార్ వరకు ఫ్లైఓవర్లు నిర్మించాలన్నారు. అదేవిధంగా క్రీడాకారులకు అనువుగా స్టేడియం నిర్మాణం కోసం హుడా ట్రక్ పార్కుస్థలాన్ని కేటాయించి క్రికెట్‌తో పాటు ఇతర క్రీడాకారులకు అనువైన వసతులు కల్పించాలని వినతి పత్రంలో కోరారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

వసంతనగర్‌లో అక్రమ నిర్మాణాలు సీజ్


వసంతనగర్‌లో సీజ్ చేసిన భవనం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : మూసాపేట్ సర్కిల్ పరిధి కేపీహెచ్‌బీ డివిజన్ లోని వసంతనగర్‌లో గురువారం అక్రమ నిర్మాణాలను సీజ్ చేశారు. టీపీఎస్ ప్రభావతి దగ్గర ఉండి సీజ్ చేయిస్తున్న సమయంలో వసంతనగర్ సొసైటీ ఉద్యోగులు అక్కడికి వెళ్లడంతో మీరు వెళ్లిపోండి అని చెప్పడం చర్చనీయాంశంగా మారింది. 'మేము ఇప్పుడు సీజ్‌చేస్తున్నాం.. మళ్లీ కదుతున్నారని మా వద్దకు రాకండి' అంటూ హుకూం జారీ చేయడం అక్కడ ఉన్న వారిని ఆశ్చర్యానికి గురిచేసింది.

బెదిరింపులకు పాల్పడుతున్న ఇద్దరు రిపోర్టర్ల పై కేసు

హైదర్‌నగర్, డిసెంబరు19 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ దారుల వద్దకు వెళ్లి లక్షల్లో డబ్బులు ఇవ్వాలని లేకుంటే మీ ఇళ్లు కూల్చివేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్న ఇద్దరు రిపోర్టర్లపై కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేశారు. కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం... కూకట్‌పల్లి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నిర్మిస్తున్న నిర్మాణాల వద్దకు రిపోర్టర్లమంటూ వెళ్లి జంగాల నాగార్జున, బత్తిన సుమన్‌గౌడ్ లక్షల్లో డబ్బులు ఇవ్వాలని లేకపోతే ఫిర్యాదు చేసి భవనం కూల్చివేయిస్తామని బెదిరిస్తున్నారు. భవనాలను ఫొటోలు తీసి జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేయడం వారు స్పందించక పోతే హైకోర్టులో కేసు వేసి కూల్చివేయిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. గతంలో ఇదేవిధంగా పలు నిర్మాణాలు కూల్చివేయించామని, అడిగినంత ఇవ్వకుంటే మీ భవనాలపై కేసువేసి కూలగొట్టిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ మేరకు పవన్‌కుమార్ అనే నిర్మాణ దారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.15, వంకాయ రూ.28, బెండకాయ రూ.50, పచ్చి మిర్చి రూ.28, బజ్జి మిర్చి రూ.21, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.55, క్యాబేజీ రూ.18, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.25, గోబి పువ్వు రూ.30, దొండకాయ రూ.50, చిక్కుడు కాయ రూ.50, గోరు చిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.45, క్యాప్సికం రూ.50, ఆలుగడ్డ రూ.27, కీర రూ.28, దోసకాయ రూ.23, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.22, కంద రూ.55, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.49, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.18-20, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.200, అల్లం రూ.160, వెల్లుల్లి రూ.380, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.60, కరివేపాకు రూ.80 పర్వల్ రూ.55, పల్లికాయ రూ.60, లోబా రూ.30, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

23న వాహనాల వేలంపాట

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ కార్యాలయంలో వివిధ కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన వాహనాలను ఈ నెల 23న వేలం నిర్వహిస్తున్నామని సీఐ యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు రూ.5 వేలను ముందుగా చెల్లించి పాల్గొన వచ్చునని అన్నారు. మొత్తం 18 వాహనాలకు వేలంపాట నిర్వహిస్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ అధికారి షేక్ ఫయాజుద్దీన్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ గోదావరిహోమ్స్‌లో ఎక్సైజ్ కార్యాలయంలో ఉదయం 11.30 గంటలకు వేలంపాట జరుగుతుందని తెలిపారు.


జోనల్ కమిషనర్‌కు కేంద్ర ప్రభుత్వ అధికారిక లేఖను అందజేస్తున్న బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్

క్రీడా పోటీలకు జోనల్ కమిషనర్‌కు ఆహ్వానం

హైదర్‌నగర్, డిసెంబరు19 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి నెహ్రూయువ కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 21న ఆల్విన్‌కాలనీ టీకే మైదానంలో నిర్వహించనున్న క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా రావాలని కేంద్రప్రభుత్వ అధికారిక లేఖను ఎన్‌కే సభ్యులు, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు అందించారు. ఈ సందర్భంగా కుమార్‌యాదవ్ మాట్లాడుతూ బాలలకు వాలీబాల్, బాలికలకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని యువత క్రీడల్లో పాల్గొన్నాలని కోరారు.


కేపీహెచ్‌బీ డివిజన్ తొలి కార్పొరేటర్ దండమూడి శోభనాద్రి జయంతిని పురస్కరించుకొని గురువారం జేఎన్‌టీయూ సర్కిల్‌లో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న మందలపు సాయిబాబు చౌదరి, అట్లూరి దీపక్ తదితరులు - కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి)

ఇద్దరు దోపిడీ దొంగల అరెస్టు

రెండు తులాల బంగారు గొలుసు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాలానగర్ ఏసీపీ జి.హనుమంతరావు, పక్కన బాలానగర్ ఇన్‌స్పెక్టర్ టి.నరసింహ రాజు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): దోపిడీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను బాలానగర్ పోలీసులు అదుపులోకి, తీసుకొని వారి నుంచి దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. గురువారం బాలానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ జి.హనుమంతరావు కేసు వివరాలను వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం సేడంకు చెందిన షేక్ సమీర్ (22)అలియాస్ హైదర్ ప్లంబర్‌గా పని చేస్తుండగా అతని స్నేహితుడైన మహ్మద్ హాస్సేన్(19) గోల్కొండ ప్రాంతంలో రేడియం వర్క్ చేస్తుంటాడు. ఇద్దరు కలిసి దారికాచి దోపిడీ చేయాలని పథకం వేసుకొని ఈ నెల 5వ తేదీన బాలానగర్ ఉషా కంపెనీ సమీపంలో రాత్రి 12.30 గంటల సమయంలో చింతల్‌లోని పద్మానగర్ ఫేజ్-2లో నివాసం ఉండే బి.సతీష్ తన మోటార్ బైక్‌పై వెళుతున్నాడు. అప్పటికే ప్లాన్ ప్రకారం దారి కాచి ఉన్న ఇద్దరు బైక్‌ను అడ్డగించి కిందపడేశారు. ఈ సమయంలో సతీష్‌కు చెందిన బంగారు గొలుసు, రెండు మొబైల్ ఫోన్లను దొంగిలించి పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న బాలానగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఆ ప్రాంతంలోని 50 సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి దోపిడీ చేసిన ఇద్దరిని అదుపులోకి తీసుకొని, వారిని 2.630 తులాల బంగారు గొలుసు, రెండుమొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసును ఎంతో చాకచక్యంగా దర్యాప్తు చేసి, నిందితులను పట్టుకున్న పోలీసు అధికారులను, సిబ్బందిని ఏసీపీ హనుమంతరావు ప్రత్యేకంగా అభినందించారు.

చెత్త నియంత్రణపై స్వచ్ఛత ర్యాలీ


వివేకానంద నగర్‌లో ప్లకార్డులు పట్టుకుని ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సబీహ

అల్లాపూర్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ లోని పలు కాలనీలలో జీహెచ్ఎంసీ అధికారులు, కార్పొరేటర్ సబీహ బేగం ఆధ్వర్యంలో ఇంటిల్లిపాది చెత్త నియంత్రణపై గురువారం అవగాహనా కార్యక్రమం జరిగింది. 'మాస్ అవేర్నెస్ ప్రోగ్రాం ఫర్ జీవీపీ క్లియరెన్స్' పేరుతో సాగిన ఈ అవగాహన కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారు లు ఏ.ఎం.హెచ్.ఓ. కార్తిక్, కార్పొరేటర్ సబీహ బేగం సహా జీహెచ్ఎంసీ సిబ్బంది కాలనీల్లోని వీధుల్లో ర్యాలీగా తిరుగుతూ ప్రజలకు చెత్త నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఇంటి చెత్తను స్వచ్ఛ ఆటో వారికే ఇవ్వాలని, వ్యాపారులు తమ చెత్తకోసమని 35 లీటర్ల డస్ట్‌బిన్‌ను ఏర్పాటుచేసి అందులోనే వేయాలని ఒక్కొక్క దుకాణానికి తిరుగుతూ అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా కొందరు మహిళలు తమ ఇంటిముందుకు స్వచ్ఛఆటో రోజూ రావడంలేదని ఫిర్యాదు చేయగా, ఇలాంటి ఫిర్యాదులు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు


ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న పాస్టర్లు, చిత్రంలో కార్పొరేటర్

హైదర్‌నగర్, డిసెంబరు19 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని భూదేవిహిల్స్‌లో ఫ్రెండ్లీ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్, షాలేం ఇవాంజికల్ చర్చి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పాస్టర్స్ సామ్ జాషువ, ఎంఎం సురేష్, రవిబాబు, సుమన్, జయరాజు, ప్రభుదాస్, అంద్రుస్‌కుమార్, జాన్ విల్సన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పాస్టర్లు

పాస్టర్లకు క్రిస్మస్ కానుకలు

క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ డివిజన్ పరిధిలో ఉన్న పాస్టర్లందరికి నూతన వస్త్రాలను అందించారు. అందరు సోదర భావంతో కలిసి పండుగ సంతోషంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో పాస్టర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

భాగ్యనగర్ సెంట్రల్ చర్చిలో...

హైదర్‌నగర్ కూకట్‌పల్లిలోని భాగ్యనగర్ సెంట్రల్ చర్చిలో పది రోజుల పాటు క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నారు. బిసిసి ఫెస్ట్-2024 పేరుతో జరుగుతున్న ఉత్సవాల్లో పాస్టర్ రెవరెండ్ డేవిడ్ ప్రశాంత్ పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలపించిన ప్రత్యేక క్రిస్మస్ గీతాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బీసీసీ మినిస్ట్రీస్ అధ్యక్షులు, సంఘ కాపరి డాక్టర్ విప్పర్తి, నిర్మల సామ్‌బాబు, జాలీసామ్, జిన్నీసామ్ తదితరులు పాల్గొన్నారు.


ఎల్లమ్మబండలో దోమల మందు పిచికారి చేస్తున్న సిబ్బంది

ఇంటింటా దోమల మందు పిచికారి

హైదర్‌నగర్, డిసెంబరు19 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలో కూకట్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం ఎంటమాలజీ సూపర్‌వైజర్ నరసింహులు, సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి దోమల మందు పిచికారి చేశారు. ఎల్లమ్మబండ కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి తనిఖీ చేసి దోమల మందు పిచికారి చేయడంతో పాటు నీటి నిల్వలను తొలగించారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంటమాలజీ సిబ్బంది. కాలనీ వాసులు పాల్గొన్నారు.


జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ వద్ద మాల సంఘాల నాయకులు

మాల నాయకుల ముందస్తు అరెస్టు

హైదర్‌నగర్, డిసెంబరు19 (ఆంధ్రజ్యోతి): 'హలో మాల.. చలో అసెంబ్లీ' ముట్టడి కార్యక్రమంలో భాగంగా మేడ్చల్‌జిల్లాలో ఉన్న మాల సంఘాల నాయకులను ఉదయం 5గంటలకే జగద్గిరిగుట్ట పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ మాల మహానాడు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గోపాస్ రవీందర్‌మాల మాట్లాడుతూ, మాలల హక్కులు పరిరక్షించేందుకు చేపట్టిన చలో అసెంబ్లీని భగ్నంచేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో దాసరి కుమార్‌మాల, తలారి సాయికుమార్ మాల తదితరులు ఉన్నారు.

పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య


కారులో ఆత్మహత్యకు పాల్పడిన ఉమాశ్రీ

వనస్థలిపురం, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): అనారోగ్య సమస్యలతో కారులో పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇంజాపూర్‌లో రాజశ్రీ ఎన్‌క్లేవ్‌కు చెందిన రామకృష్ణారెడ్డి, ఉమాశ్రీ దంపతులు నివాసం ఉంటున్నారు. ఇటీవల ఉమాశ్రీకి చికున్‌గున్య వ్యాధి రావడంతో అనారోగ్యానికి గురైంది. దీంతో ఎంతకీ ఆరోగ్యం కుదుటపడకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఉమాశ్రీ బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూలేని సమయంలో తమ కారులో కూర్చొని రెండు పురుగుల మందు బాటిల్స్‌ను తాగి ఆత్మహత్యకు పాల్పడింది. కొద్ది సేపటి తర్వాత గుర్తించిన ఉమాశ్రీ సోదరుడు ఆమెను వనస్థలిపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం సైనిక్‌పురిలోని కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ పర్యటించనున్న సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10గంటల నుంచి 12.30 గంటల వరకు కుషాయిగూడ, మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని తెలిపారు. ఆయా రూట్లలో ప్రయాణించే వాహనదారులు ఈ ఆంక్షలను గుర్తించి ప్రత్యామ్నాయమార్గాల్లో ప్రయాణించి, రద్దీని నివారించాలని కోరారు.


ఎంపికైన ఎన్‌సీసీ కేడెట్స్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

రిపబ్లిక్ డే పరేడ్ 2025కు ఎన్‌సీసీ కేడెట్స్

పంజాగుట్ట, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం దేశ రాజధానిలో జరిగే పరేడ్‌కు ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్న ఎన్‌సీసీ కేడెట్స్ హెచ్.విష్ణువర్ధన్, ఎస్.మహేష్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్ర కుమార్, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ రవీందర్‌రెడ్డి, కళాశాల ఎన్‌సీసీ అధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్, అధ్యాపకులు అభినందించారు.

మీ కోసం

అంగన్‌వాడీ కేంద్రాల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి, బాలానగర్ మండలాల పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల సమాచారం. ఐదేళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించవచ్చు. 30 నెలలు అయిన పాప లేదా బాబును చేర్పించవచ్చు. సమయం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు. ప్రతిరోజూ ఒక కోడి గుడ్డు, పప్పుతో కూడిన అన్నం, ఆకుకూర పప్పు, సాంబారు, వెజిటేబుల్ కర్రీ ఉంటాయి. ఆదివారం సెలవు కావడంతో బుధవారం రెండు కోడిగుడ్లు ఉంటాయి. గర్భిణులు, బాలింతలకు పాలు, గుడ్లు, అన్నం ఇస్తారు. న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ప్రకారం ఆటపాటలతో కూడిన ప్రీ ఎడ్యుకేషన్ ఉంటుంది. కార్పొరేటర్, ప్రైవేటు ప్లే స్కూల్స్‌కు దీటుగా విద్యాబోధన చేస్తున్నామని పలువురు అంగన్‌వాడీ టీచర్లు చెబుతున్నారు.



నిందితులతోపాటు స్వాధీనం చేసుకున్న సామగ్రితో ఎక్సైజ్ అధికారులు

కొకైన్ విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): షార్ట్‌ఫిల్మ్ ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తూ, అదనపు ఆదాయం కోసం డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ బృందం అరెస్ట్ చేసింది. అధిక సంపాదన కోసం షార్ట్‌ఫిల్మ్ ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తున్న క్రాంతి, అతడి స్నేహితుడు హజార్ కొంతకాలంగా నగరంలో డ్రగ్స్ విక్రయాలు చేస్తున్నారు. వీరు గోవా వెళ్లి అక్కడ డ్రగ్ పెడ్లర్ నుంచి గ్రామ్ కొకైన్ రూ.6 వేలకు కొని, నగరానికి తీసుకొస్తున్నారు. అవసరమైన వారికి గ్రాము కొకైన్ రూ.14 వేలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. వీరి దందాపై పక్కా సమాచారమందుకున్న ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ బృందాలు జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 7 వద్ద నిఘా పెట్టారు. డ్రగ్స్ విక్రయించేందుకు స్కూటీలపై వచ్చిన క్రాంతి, హజారేను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 11.5 గ్రాముల కొకైన్, రెండు స్కూటీలు, 2 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కొకైన్ విక్రేతలను అరెస్ట్‌చేసిన ఎస్‌టీఎఫ్ బృందాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్‌రెడ్డి అభినందించారు.



వేదికపై గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కార్డినల్ పూల ఆంథోని తదితరులు

దేశాభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ ప్రధానం

● గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

రెజిమెంటల్‌బజార్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): భారత దేశాభివృద్ధిలో ఆర్థిక వ్యవస్థ ఒక భాగం మాత్రమే కాదని.. ప్రధానమని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గురువారం సికింద్రాబాద్ సెయింట్ మేరీస్ సెంటినరీ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో రెండు రోజుల జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ ఫెస్ట్ ఎంప్రెసాను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. దేశంలో భిన్న మతాలు, ప్రాంతాలు, భాషలు ఉన్నప్పటికీ మనమంతా భారత దేశ పౌరులమని అన్నారు. పురోగతి సాధించడం అంటే బ్యాంకు బాలెన్స్ కాదని, మానసిక పురోగతి సాధించాలని అన్నారు. అన్ని జీవులకు శిక్షణ ఇస్తే సరిపోతుందని కానీ, మానవులకు శిక్షణతో పాటు చదువు కూడా అందించాలన్నారు. చదువు అనేది కేవలం పుస్తకం నుంచి మాత్రమే కాకుండా సమాజం నుంచి నేర్చుకోవాలన్నారు. సమగ్ర విద్య అనేది కంప్యూటర్, బుక్స్ నుంచి రాదని విద్యా సంస్థలు అందించాలని అన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి చెప్పినట్లు మానవులు అంతరిక్షంలోకి పోతున్నారు కానీ ఎలా జీవించాలో నేర్చుకోవాలని అన్నారు. చదువుకున్న వ్యక్తి ఎక్కడైనా గౌరవించబడ తాడని అన్నారు. హైదరాబాద్ ఆర్చ్ బిషప్ అండ్ హైదరాబాద్ ఆర్చ్ డయోసిస్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పూల ఆంథోనీ మాట్లాడుతూ.. తమ విద్య సంస్థల్లో పేద విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్, ఉచిత విద్య, ఫీజులో రాయితీ ఇచ్చి ప్రోత్సహిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో హెచ్ఏఈఎస్ వైస్ చైర్మన్ ఎరువా బాలశౌరి, డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ ఆంథోనీ వినయ్, ఓయూ మేనేజ్ మెంట్ కాలేజ్ డీన్ ప్రొఫెసర్ శ్రీరాములు, ప్రొఫెసర్ చేతన్ శ్రీవాస్తవ, విద్యాసాగర్, మిన్నీ మాథ్యూ, మాథ్యూసి కున్నుమ్కల్ తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు సూచనలు, సలహాలు చేస్తున్న ఏసీపీ హన్మంతరావు

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జీడిమెట్ల, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ ఏసీపీ హన్మంతరావు అన్నారు. గురువారం జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఆజాద్ ఇండస్ట్రీయల్ పరిశ్రమలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన, జీడిమెట్ల సీఐ మల్లేశం పాల్గొని ఉద్యోగులకు సైబర్ నేరాలు జరుగుతున్న తీరుపై అవగాహన కల్పించారు. కార్మికులకు సూచనలు, సలహాలు చేస్తూ, వీడియోల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ చైర్మన్ రాకేష్ డైరెక్టర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అతిథులు

ప్రారంభమైన అంతర్జాతీయ సదస్సు

నిజాంపేట్, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): బాచుపల్లి ప్రగతినగర్‌లోని వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో మూడు రోజులు నిర్వహించే అంతర్జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. మైక్రో ఎలక్ట్రానిక్స్, ఆటోమిషన్, కంప్యూటింగ్, కమ్యూనికేషన్ సిస్టమ్ రంగాల్లో ఇటీవల పోకడలు ఇతివృత్తిగా జరుగుతున్న ఈ సదస్సుకి ఐఈఈఈ హైదరాబాద్ విభాగం మేథ్‌వర్క్ సంస్థలు, సాంకేతిక ప్రయోజకులుగా వ్యవహరించారు. ఈ సదస్సు ప్రారంభోత్సవానికి సిలికాన్ ల్యాబ్ సంస్థ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ సంచాలకులు ఎస్.వెంకటేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటిసారిగా 2002లో సదస్సు ఈ కళాశాలలోనే జరిగిందన్నారు. ఈసారి సదస్సుకు యూఎస్ఏ, బంగ్లాదేశ్, శ్రీలంక, దక్షిణకొరియా, పాకిస్థాన్‌తో పాటు భారతదేశంలో 16 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 785 పరిశోధనా పత్రాలను సమర్పించారు. వాటిలో తొమ్మిది విభాగాలు, 143 పత్రాలను సదస్సులో నివేదించడానికి ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డికే నాయుడు, అధ్యాపకులు పద్మసాయి, సత్యనారాయణ, విజయలలిత, క్లిప్ కుసుమాల్, దుర్గాప్రసాద్, డీఎస్ రావు, చిన్నకేశరావు పాల్గొన్నారు.

అమ్మకానికి 'అంగన్‌వాడీ' గుడ్లు

పలు కేంద్రాల్లో దందా

కుత్బుల్లాపూర్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): నిరుపేదల మహిళలు, పిల్లలకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తోంది. అక్కడ బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం అందజేయడంతో పాటు పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పడం ఆనవాయితీ. కానీ కొన్ని అంగన్‌వాడి కేంద్రాల్లో మహిళలు, పిల్లల కోసం ప్రభుత్వం ఉచితంగా అందించే గుడ్లు, ఇతర పౌష్టికాహారాలను ప్రైవేటుగా విక్రయించేందుకు పెడుతున్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని రామకృష్ణనగర్, అంబేడ్కర్ నగర్ తదితర అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ వ్యాపారం సాగుతున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా రామకృష్ణనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో సుమారు పది మందికి పైగా చిన్నారులున్నారు.


గుడ్లను కొనుగోలు చేసి తీసుకెళ్తున్న దంపతులు

అయితే సక్రమంగా కేంద్రాన్ని నిర్వహించకపోవడంతో పిల్లల సంఖ్య ఆరుకి చేరినట్లు సమాచారం. అయినా రికార్డుల ప్రకారం ప్రతిరోజు పదిమందికి పైగా పిల్లలు, కొందరు మహిళలకు సరిపోయేలా పౌష్టికాహారం వస్తోంది. ఈ పదార్థాలను అంగన్‌వాడీ నిర్వాహకులు ప్రైవేట్‌గా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలూ లేకపోలేదు. ప్రస్తుతం మార్కెట్‌లో గుడ్ల విలువ పెరగడంతో అంగన్‌వాడీలో తక్కువ ధరకు వస్తాయని కొందరు ఇక్కడ కొనుగోలు చేసేందుకు వస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రతి రోజు అంగన్‌వాడీ కేంద్రానికి ఒక టీచర్, ఒక ఆయా తప్పనిసరిగా రావాలి. ఇక్కడ మాత్రం ఒకరోజు టీచర్ వస్తే ఆయమ్మ రాదు, ఒకరోజు ఆయమ్మ వస్తే టీచర్ రాదు. వారిద్దరూ ఓ ఒప్పందాన్ని కుదుర్చుకుని కేంద్రాన్ని నిర్వహిస్తున్నారని స్థానికులు తెలుపుతున్నారు.

ఈ విషయాన్ని గురువారం ఆంధ్రజ్యోతి నేరుగా వెళ్లి ఆరా తీయగా మరో కేంద్రంలో ఆయమ్మ రాకపోతే అక్కడికి ఆయమ్మ వెళ్లిందని, ఇక్కడ తానొక్కదానినే చూసుకుంటానని టీచర్ బాహాటంగా చెప్పడం గమనార్హం. సంబంధిత అధికారులు స్పందించి టీచర్, ఆయమ్మ ప్రతిరోజు వచ్చేలా చూడాలని, పౌష్టికాహారాలు పక్కదారి పట్టకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.


అంగన్‌వాడీ కేంద్రం

చర్యలు తీసుకుంటాం

ఈ విషయంపై సీడీపీఓ రేణుకను వివరణ కోరగా ఎట్టి పరిస్థితుల్లోనూ గుడ్లను బయటి వారికి ఇవ్వమన్నారు. 7 నెలల నుంచి 3 సంవత్సరాల వయసున్న పిల్లలకైతే ఇంటికి ఇస్తామని అన్నారు.

ఎక్కడైనా టీచర్, ఆయమ్మ లేకుంటే మరో కేంద్రానికి చెందిన ఆయమ్మను ఇన్‌చార్జిగా పంపిస్తామని తెలిపారు. నేను ఇక్కడికి కొత్తగా వచ్చాను. మీరు చెప్పిన కేంద్రం ఎక్కడ ఉందో తెలియదు. తెలుసుకుని చెబుతామన్నారు. ఒకవేళ తప్పులు జరిగితే చర్యలు తీసుకుంటామని స్పష్టం ఆమె చేశారు.

పైప్‌లైన్ వేశారు.. ప్యాచ్‌వర్క్ మరిచారు

గాంధీనగర్‌లో అధ్వానంగా రోడ్లు.. ఇబ్బందులు పడుతున్న స్థానికులు


గుంతలు పడిన రహదారి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీనగర్, గుబురుగుట్టలో దాదాపు రూ. 50 లక్షలతో మురుగు నీటి పైప్‌లైన్ వేసేందుకు శంకుస్థాపన చేసి, పనులను కూడా పూర్తిచేశారు. కానీ పనులు పూర్తి చేసి రెండు సంవత్సరాలు కావస్తున్నా, ప్యాచ్‌వర్కులను వదిలేశారు. ఈ విషయమై అధికారులు, స్థానిక నాయకులకు వినతిపత్రాలు సమర్పించినా పట్టించుకోవడంలేదని లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు పూర్తి చేశాక రోడ్డును చదునుచేయకుండా కాంట్రాక్టర్ వదిలివేయడంతోనే ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి, ప్యాచ్‌వర్క్ పనులను చేపట్టాలని పలువురు కోరుతున్నారు.


శిథిలావస్థలో ఉన్న రహదారి

మురుగును తొలగించిన అధికారులు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాపునగర్, మధుసూదన్‌రెడ్డినగర్లలోని భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్‌లో తీసిన మురుగు, చెత్తను రోజుల తరబడి తీయకపోవడంతో 'రోడ్డుపైనే మురుగు' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో గురువారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఆయా కాలనీల్లో డ్రైనేజీలోంచి తీసిన చెత్తను తొలగించారు. సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన ఆంధ్రజ్యోతికి స్థానికులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


మ్యాన్‌హోల్ వద్ద చెత్తను తొలగించిన దృశ్యం


హెచ్ఏఎల్‌కాలనీలో అసంపూర్తిగా ఉన్న రోడ్డు


జయశంకర్ కాలనీలో రోడ్డు

మట్టిరోడ్లకు మోక్షమెప్పుడు?

షాపూర్‌నగర్, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): ఇరువైపులా సీసీ రోడ్డువేసి మధ్యలో కొంత వదిలేయడంతో వాహనదారులు, పాదాచారులు అవస్థలు పడుతున్నారు. చినుకుపడితే రోడ్డంతా చిత్తడిగా మారడంతో ఈ రోడ్డున వెళ్ళాలంటేనే ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

గాజులరామారం, సూరారం డివిజన్లలో మట్టిరోడ్ల స్థానంలో సీసీ రోడ్లు వేయాలని అధికారులకు ఎన్ని మార్లు విన్నవించుకొన్నా పట్టించుకోవడం లేదు. సూరారం డివిజన్ పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ కాలనీ ప్రధాన రహదారిలో ఏళ్ళ తరబడి సీసీ రోడ్డు వేయకపోవడంతో రాకపోకలకు అంతరాయం వాటిల్లుతుందని స్థానికులు వాపోతున్నారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా మట్టిరోడ్ల స్థానంలో సిసిరోడ్లు వేయాలని కోరుతున్నారు.

ఫ్లై ఓవర్ పనులు సాఫీగా సాగేటట్లు చూడాలి : ఎమ్మెల్సీ

నిజాంపేట్, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): బాచుపల్లి ఫ్లైఓవర్ పనులకు మధ్యలో అడ్డుగా ఉన్న మంచినీటి పైప్‌లైన్, విద్యుత్ స్తంభాలను తొలగించి, పనులు సాఫీగా జరిగేట్లు చూడాలని పెద్దల సమావేశంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ప్రశ్నోత్తరాల సమయంలో లేవనెత్తారు. ఈ సందర్భంగా రూ.60 లక్షలతో మంచినీటి పైప్‌లైన్‌ను పక్కకు జరుపవచ్చునని తెలియచేయగా, దీనిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.


శంభీపూర్ రాజు


కమిషనర్ శ్రీహరిని సర్వే వివరాలు అడుగుతున్న అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్త

ఇళ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్త అన్నారు. గురువారం కొంపల్లి పురపాలకసంఘంలోని దూలపల్లి 16, 17 వార్డుల్లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆమె కమిషనర్‌తో కలిసి పరిశీలించారు. ఆయన స్వయంగా సిబ్బంది సర్వేను ఎలా నిర్వహిస్తున్నారో లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని, 18 వార్డుల్లో నిర్వహిస్తున్న సర్వేను వార్డు అధికారులు తప్పులు జరగకుండా, సకాలంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ శ్రీహరి, మేనేజర్ వెంకటేశం, సీనియర్ అసిస్టెంట్ రాజు, వార్డు ఆఫీసర్ శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.


కార్మికులకు సూచనలు, సలహాలు ఇస్తున్న ఏసీపీ హన్మంతరావు

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జీడిమెట్ల, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ ఏసీపీ హన్మంతరావు అన్నారు. గురువారం జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఆజాద్ ఇండస్ట్రీయల్ పరిశ్రమలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన, జీడిమెట్ల సీఐ మల్లేశం పాల్గొని ఉద్యోగులకు సైబర్ నేరాలు జరుగుతున్న తీరుపై అవగాహన కల్పించారు. కార్మికులకు సూచనలు, సలహాలు చేస్తూ, వీడియోల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ఛైర్మన్ రాకేష్ డైరెక్టర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అతిథులు

ప్రారంభమైన అంతర్జాతీయ సదస్సు

నిజాంపేట్, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): బాచుపల్లి ప్రగతినగర్‌లోని వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో మూడు రోజులు నిర్వహించే అంతర్జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. మైక్రో ఎలక్ట్రానిక్స్, ఆటోమిషన్, కంప్యూటింగ్, కమ్యూనికేషన్ సిస్టమ్ రంగాల్లో ఇటీవల పోకడలు ఇతివృత్తిగా జరుగుతున్న ఈ సదస్సుకి ఐఈఈఈ హైదరాబాద్ విభాగం మేథ్‌వర్క్ సంస్థలు, సాంకేతిక ప్రయోజకులుగా వ్యవహరించారు. ఈ సదస్సు ప్రారంభోత్సవానికి సిలికాన్ ల్యాబ్ సంస్థ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ సంచాలకులు ఎస్.వెంకటేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటిసారిగా 2002లో సదస్సు ఈ కళాశాలలోనే జరిగిందన్నారు. ఈసారి సదస్సుకు యూఎస్ఏ, బంగ్లాదేశ్, శ్రీలంక, దక్షిణకొరియా, పాకిస్థాన్‌తో పాటు భారతదేశంలో 16 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 785 పరిశోధనా పత్రాలను సమర్పించారు. వాటిలో తొమ్మిది విభాగాలు, 143 పత్రాలను సదస్సులో నివేదించడానికి ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డికే నాయుడు, అధ్యాపకులు పద్మసాయి, సత్యనారాయణ, విజయలలిత, క్లిప్ కుసుమాల్, దుర్గాప్రసాద్, డీఎన్ రావు, చిన్నకేశరావు పాల్గొన్నారు.

ఎగుడు దిగుడు రోడ్లతో ఇబ్బందులు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి: కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి పలు కాలనీల్లో అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. వాహనదారులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి సమయంలో గుంతల రోడ్డులో వెళుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్ మొదటి రోడ్డులో సీసీ రోడ్డు సరిగాలేదు. డ్రైనేజీ మ్యాన్‌హోల్‌ను మరమ్మతుల నిమిత్తం తవ్వగా వచ్చిన ఇటుకలను రోడ్డుపైనే వేశారు. అదేవిధంగా పద్మానగర్ ఫేజ్-1 వెంకటేశ్వరనగర స్వామి రోడ్డులో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రోడ్డు అంచు ప్రమాదకరంగా ఉంది. వాజ్‌పాయినగర్ గోపయ్య గల్లీలో రోడ్డు దిగేందుకు అవకాశం లేకుండా ఉంది. సంజీవయ్యనగర్ నుంచి పాలసత్తమ్మ ఇంటికి వెళ్లే రోడ్డు కూడా మరీ అధ్వానంగా మారింది. బాపునగర్ వీకర్ సెక్షన్ కాలనీ నుంచి శారదమ్మ ఇంటికి వెళ్లే రోడ్డు కూడా గుంతలుగా మారింది. దీంతో స్థానికులు ఆ రోడ్డు మీదుగా వెళ్లేందుకు ఇబ్బందులకు గురవుతున్నారు. శిథిలావస్థకు చేరుకున్న రోడ్డు, అక్కడక్కడ గుంతలతో వాహనదారులు ప్రయాణించేందుకు వీల్లేకుండా పోయింది. రోడ్లు ఈవిధంగా ఉండటం వల్ల వాహనదారులు ఆ గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేసి ప్రమాదాలను అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులు చేయిస్తాం..

కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహను వివరణ కోరగా బాధిత కాలనీల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటామన్నారు. సాధ్యమైనంత త్వరలో మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.


ఎన్టీఆర్‌నగర్‌లో అధ్వాన్నంగా మారిన రోడ్డు


పద్మానగర్ ఫేజ్-1లో ఎగుడు దిగుడుగా ఉన్న రోడ్డు

గొల్లకురుమలను మోసం చేసిన కాంగ్రెస్

- తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు గోపాల్

కవాడిగూడ, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గొర్రెలు, మేకల పెంపకం దార్లకు రెండు లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి గొల్లకురుమలను మోసం చేశారని గొర్రెలు , మేకల పెంపకం దార్ల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కిల్లె గోపాల్, ప్రధాన కార్యదర్శి ఉడుత రవిందర్ ఆరోపించారు. ఎన్నికల్లో గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్నవారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేసినట్లే నేటి ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా హామీని అమలు చేయకుండా పాత ప్రభుత్వ అడుగుజాడల్లోనే నడుస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ధర్నాలో నాయకులు రమణ, లింగయ్య, మల్లేశం, అశోక్, మధుకర్, సురేష్, రవి యాదగిరితోపాటు నాయకులు కార్యకర్తలు వృత్తిదారులు పాల్గొన్నారు.

మెడికల్ దుకాణాలపై ఔషధ నియంత్రణ సంస్థ దాడి

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా అక్రమంగా మందులను నిల్వ చేయడమే కాకుండా విక్రయిస్తున్న రెండు మెడికల్ దుకాణాలపై ఔషద నియంత్రణ సంస్థ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 35 వేల రూపాయలు విలువ చేసే 76 రకాల మందులను స్వాధీనం చేసుకున్నట్లు ఔషధ నియంత్రష సంస్థ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని క్రాపా శ్రీకృష్ణనగర్ కాలనీలోనిశ్రీ సాయి భవాని మెడికల్ అండ్ జనరల్ స్టోర్‌లో, అలాగే ఇందిపార్క్ వద్ద బండ మైసమ్మ క్లినిక్ పేరుతో నిర్వహిస్తున్న మెడికల్ షాప్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో మందులు, యాంటిబయోటిక్, స్టెరాయిడ్స్, యాంటి అల్సర్ డ్రగ్స్ ఐవీ ఫ్లూయిడ్స్‌తో పాటు ఇతర మందులను స్వాధీనంచేసుకున్నారు.

రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం సైనిక్‌పురిలోని కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ పర్యటించనున్న సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10గంటల నుంచి 12.30 గంటల వరకు కుషాయిగూడ, మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని తెలిపారు. ఆ రూట్లలో ప్రయాణించే వాహనదారులు ఆంక్షలను గుర్తించి ప్రత్యామ్నాయమార్గాల్లో ప్రయాణించి, రద్దీని నివారించాలని కోరారు.

23న వాహనాల వేలంపాట

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ కార్యాలయంలో వివిధ కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన వాహనాలను 23న వేలం నిర్వహిస్తున్నామని సీఐ యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు రూ.5 వేలను ముందుగా చెల్లించి పాల్గొనవచ్చునని అన్నారు. మొత్తం 18 వాహనాలకు వేలంపాట నిర్వహిస్తున్నామన్నారు. మేడ్చల్‌జిల్లా ఎక్సైజ్ అధికారిషేక్ ఫయాజుద్దీన్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ గోదావరి హోమ్స్‌లో ఎక్సైజ్ కార్యాలయంలో ఉదయం 11.30 గంటలకు వేలంపాట జరుగుతుందని తెలిపారు.

దేశాభివృద్ధిలో ఆర్థిక వ్యవస్థ ప్రధానం

- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



వేదిక పై గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కార్డినల్ పూల ఆంథోని తదితరులు

రెజిమెంటల్‌బజార్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): భారత దేశాభివృద్ధిలో ఆర్థిక వ్యవస్థ ఒక భాగం మాత్రమే కాదని.. ప్రధానమని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గురువారం సికింద్రాబాద్ సెయింట్ మేరీస్ సెంటినరీ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో రెండు రోజుల జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ ఫెస్ట్ ఎంప్రెసాను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. దేశంలో భిన్న మతాలు, ప్రాంతాలు, బాషలు ఉన్నప్పటికీ మనమంతా భారత దేశ పౌరులమని అన్నారు. పురోగతి సాధించడం అంటే బ్యాంకు బాలెన్స్ కాదని, మానసిక పురోగతి సాధించాలని అన్నారు. అన్ని జీవులకు శిక్షణ ఇస్తే సరిపోతుందని కానీ, మానవులకు శిక్షణతో పాటు చదువు కూడా అందించాలన్నా రు. చదువు అనేది కేవలం పుస్తకం నుంచి మాత్రమే కాకుండా సమాజం నుంచి నేర్చుకోవాలన్నారు. సమగ్ర విద్య అనేది కంప్యూటర్, బుక్స్ నుంచి రాదని విద్యా సంస్థలు అందించాలని అన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి చెప్పినట్లు మానవులు అంతరిక్షంలోకి పోతున్నారు కానీ ఎలా జీవించాలో నేర్చుకోవాలని అన్నారు. చదువుకున్న వ్యక్తి ఎక్కడైనా గౌరవించబడతాడని అన్నారు. హైదరాబాద్ ఆర్చ్ బిషప్ అండ్ హైదరాబాద్ ఆర్చ్ డయోసిస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ పూల ఆంథోనీ మాట్లాడుతూ.. తమ విద్య సంస్థల్లో పేద విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్, ఉచిత విద్య, ఫీజులో రాయితీ ఇచ్చి ప్రోత్సహిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో హెచ్ఏఈఎస్ వైస్ ఛైర్మన్ ఎరువా బాలశౌరి, డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ ఆంథోనీ వినయ్, ఓయూ మేనేజ్ మెంట్ కాలేజ్ డీన్ ప్రొఫెసర్ శ్రీరాములు, ప్రొఫెసర్ చేతన్ శ్రీవాస్తవ, విద్యాసాగర్, మిస్సీ మాథ్యూ, మాథ్యూసి కున్నుమ్కల్ తదితరులు పాల్గొన్నారు.


కమిషనర్ మహ్మద్ సాబేర్ అలీకి వినతిపత్రం అందజేసిన అసోసియేషన్‌సభ్యులు

రోడ్డు ఆక్రమణను అరికట్టాలి

నిజాంపేట్, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లి రేణుకా ఎల్లమ్మ కాలనీలో రోడ్డు ఆక్రమణను అరికట్టాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు మున్సిపల్ కమిషనర్ మహ్మద్ సాబేర్ అలీకి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు స్పందించిన కమిషనర్ సంబంధిత అధికారులతో మాట్లాడి, రోడ్డు ఆక్రమణ గురించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న చింతల నాగరాజు

ఉచిత వైద్య శిబిరం

జీడిమెట్ల, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలోని రాజు క్లాసిక్ ఫ్రూట్స్ పరిశ్రమలో ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆ పరిశ్రమ యూనియన్ అధ్యక్షులు చింతల నాగరాజు యాజమాన్యంతో కలిసి ప్రారంభించారు. లైఫ్‌స్పాన్ ఆస్పత్రి నిర్వహించిన శిబిరంలో కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న కార్మికులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆస్పత్రి సీఈఓ సురేష్ రాజు, రమేష్‌రెడ్డి, సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.


మార్కండేయనగర్‌లో సంచరిస్తున్న వీధి కుక్కలు

వీధి కుక్కల హల్‌చల్

షాపూర్‌నగర్, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): కాలనీలు, బస్తీలో పెరిగిపోయిన గ్రామసింహాలతో కంటి మీద కునుకు లేకుండా పోతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ డివిజన్లలోని మార్కండేయనగర్, కళావతినగర్, సంజయ్‌గాంధీనగర్, హెచ్ఏఎల్‌కాలనీ, ఆదర్శనగర్‌లలో పెరిగిపోయిన కుక్కలు వాహనాలను వెంబడించడం, దారిన పోయేవారిని భయాందోళనకు గురిచేయడం జరుగుతోంది. కుక్కల అరుపులతో నిద్రపట్టని దుస్థితి నెలకొందని వాపోతున్నారు. వీటి గురించి పలుమార్లు వెటర్నరీ అధికారులకు విన్నవించుకొన్నా పట్టినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా వీధి కుక్కలను వేరే ప్రాంతానికి తరలించాలని కోరుతున్నారు.

పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

వనస్థలిపురం, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): అనారోగ్య సమస్యలతో కారులో పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం.. ఇంజాపూర్‌లో రాజశ్రీ ఎన్‌క్లేవ్‌కు చెందిన రామకృష్ణారెడ్డి, ఉమాశ్రీ దంపతులు నివాసం ఉంటున్నారు.

ఇటీవల ఉమాశ్రీకి చికున్‌గున్య వ్యాధి రావడంతో అనారోగ్యానికి గురైంది. దీంతో ఎంతకీ ఆరోగ్యం కుదుటపడకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఉమాశ్రీ బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూలేని సమయంలో తమ కారులో కూర్చొని రెండు పురుగుల మందు బాటిల్స్‌ను తాగి ఆత్మహత్యకు పాల్పడింది. కొద్దిసేపటి తర్వాత గుర్తించిన ఉమాశ్రీ సోదరుడు ఆమెను వనస్థలిపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


కారులో ఆత్మహత్యకు పాల్పడిన ఉమాశ్రీ

ఓటరు నమోదుకు ఇదే అవకాశం

- ఇప్పటికే 7,64,264 మంది ఓటర్లతో రాష్ట్రంలోనే శేరిలింగంపల్లి అగ్రస్థానం
- కొత్త ఓటర్లతో 8లక్షలకు చేరే అవకాశం
- ఇప్పుడు దరఖాస్తు చేసుకుంటే జనవరిలో విడుదల చేసే లిస్టులో పేర్లు



శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం

గచ్చిబౌలి, డిసెంబరు19 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లిలో నివాసం ఉంటున్న 18 సంవత్సరాలు నిండిన వారికి, ఇప్పటి వరకు ఓటరుగా నమోదు చేసుకోనివారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. జనవరి 1వ తేదీనాటికి 18 సంవత్సరాలు పూర్తయ్యే యువత ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఇప్పుడు కొత్తగా దరఖాస్తు చేసుకుంటే జనవరిలో విడుదల చేసే లిస్టులో పేర్లు వస్తాయి. అందులో భాగంగా ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు, మృతిచెందిన వారి తొలగింపు, సవరణ కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారి పేర్లను జాబితాలో చేర్చనున్నట్లు ఉప కమిషనర్ ముకుందరెడ్డి తెలిపారు. కొత్తగా ఓటరుగా నమోదు కోసం ఈనెల 24 వరకు అవకాశం ఉందన్నారు. ఇప్పటికే అధికారుల వద్ద కొత్తగా ఓటరు నమోదు, తొలగింపు, సవరణ కోసం వచ్చిన దరఖాస్తులు సుమారు 6వేలు వరకు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. రాష్ట్రంలోనే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజలు ఎక్కువగా ఉంటున్న ప్రాంతమే కాకుండా ఓటరు జాబితాలో కూడా ప్రథమ స్థానంలో ఉంది. ఇప్పటికే 7,64,264 మంది ఓటర్లు ఉన్నారు. కొత్త దరఖాస్తులను చేరిస్తే ఇంకా 8 లక్షలు క్రాస్ చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా అపార్ట్‌మెంట్‌లు, గేటెడ్ కమ్యూనిటీలు ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్నాయి. ఐటీ హబ్‌గా పేరొందిన శేరిలింగంపల్లికి నిత్యం కొత్తవారు వస్తుంటారు.. కొందరు బయటకు వెళ్తుంటారు. కొత్తవారు వచ్చి నివాసం ఉండటం అనేది నిరంతర ప్రక్రియగా సాగుతోంది. ఓటరుగా నమోదు చేసుకునే వారు ఎక్కువగానే ఉంటారు. ఎక్కువమంది ఏదైన ఎన్నికల సమయంలో హడావిడిగా దరఖాస్తు చేయడం, ఓటర్లు కార్డుల కోసం ఎదురు చూడటం జరుగుతుంది. ఆ సమయంలో ఒక్కోసారి జాబితాలో పేర్లు రాకపోవడం, పేర్లు వచ్చినా.. కార్డులు సకాలంలో అందకపోవడం గతంలో అనేకం ఉన్నాయి. ఈసారి అలా జరగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జనవరిలో రానున్న ఓటరు జాబితాకు దరఖాస్తులు చేసుకున్న వారి పేర్లు సిబ్బంది విచారించి పేరు నమోదు చేస్తారు. నమోదైన ఓటర్లకు ఓటరు కార్డులు కూడా తక్కువ సమయంలో అందించేందుకు అవకాశం ఉంటుంది. డీసీ ముకుందారెడ్డి పర్యవేక్షణలో సిబ్బంది ఈపనిలో నిమగ్నమయ్యారు.

పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు

కొత్తగా నమోదు కోసం (ఫాం-6) 3,068, తొలగింపు కోసం (ఫాం-7) 1690, సవరణ కోసం (ఫాం-8) 2986 వచ్చాయి. వీటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వీరు పేర్లు తుది జాబితాలో చేర్చడం, తొలగించడం, మార్పులు చేయడం జరుగుతుంది.

జాబితాలో పేరు ఉందోలేదో..

ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయా? లేవా అనే విషయాలు తెలుసుకునేందుకు ప్రస్తుతం ఎన్నికల అధికారులు అవకాశం కల్పించారు. నేరుగా కార్యాలయానికి వెళ్లి, ఆన్‌లైన్‌లో చూసుకునే అవకాశం ఉంది. ఓ వ్యక్తి పేరు మీద ఎక్కువ ఓట్లు ఉండటం కూడా ఇక్కడ జరిగింది. అలాంటి తప్పులు దొర్లకుండా అలాంటి వాటిని తొలగిస్తామని డీసీ తెలిపారు. జాబితాలో పేరు ఉందోలేదో తెలుసుకుంటే ఓటరుకు మంచిదని, ఒకవేళ పేరు లేకపోతే వెంటనే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

జాబితాను బట్టి పోలింగ్ బూత్‌లు పెరిగే అవకాశం

నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో 622 పోలింగ్ బూత్‌లు ఉండగా అవి కాస్త పార్లమెంట్ ఎన్నికల నాటికి సుమారు 17 బూత్‌లు పెరగడం గమనార్హం. అసెంబ్లీ ఎన్నికల తర్వాత పార్లమెంట్ ఎన్నికల నాటికి కొత్త ఓటర్లకు అవకాశం కల్పించడంతో పోలింగ్ కేంద్రాలు పెరిగాయి. ఈ క్రమంలో పోలింగ్ కేంద్రాల సంఖ్య 640కి చేరిందని డిప్యూటీ కమిషనర్ ముకుందారెడ్డి తెలిపారు. మొత్తం ఓటర్లు 7,64,264 అందులో పురుషులు 4,03,349, మహిళలు 3,60,773 మంది, ఇతర్లు 143 మంది ఉన్నారు. కొత్త ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునే వారికి ఈనెల 24 వరకు అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముకుందరెడ్డి యువతకు పిలుపు నిచ్చారు.



సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

సీఎం గారూ.. మా ఏరియా సమస్యలు తీర్చండి

హైదర్‌నగర్,డిసెంబరు19 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో సమస్యలు, అభివృద్ధి పనులపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి మూసాపేట ఆంజనేయనగర్ సర్కిల్, వసంతనగర్ గోకుల్‌చౌరస్తానుంచి వసంత విహార్ వరకు ఫ్లైఓవర్లు నిర్మించాలన్నారు. అదేవిధంగా క్రీడాకారులకు అణువుగా స్టేడియం నిర్మాణం కోసం హుడా ట్రక్ పార్కుస్థలాన్ని కేటాయించి క్రికెట్‌తో పాటు ఇతర క్రీడాకారులకు అనువైన వసతులు కల్పించాలని వినతి పత్రంలో కోరారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

వసంతనగర్‌లో అక్రమ నిర్మాణాలు సీజ్



వసంతనగర్‌లో సీజ్ చేసిన భవనం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ సర్కిల్ పరిధి కేపీహెచ్‌బీ డివిజన్‌లోని వసంతనగర్‌లో గురువారం అక్రమ నిర్మాణాలను సీజ్ చేశారు. టీపీఎస్ ప్రభావతి దగ్గర ఉండి సీజ్ చేయిస్తున్న సమయంలో వసంతనగర్ సొసైటీ ఉద్యోగులు అక్కడికి వెళ్లడంతో మీరు వెళ్లిపోండి అని చెప్పడం చర్చనీయాంశంగా మారింది. 'మేము ఇప్పుడు సీజ్‌చేస్తున్నాం.. మళ్లీ కడుతున్నారని మా వద్దకు రాకండి' అంటూ హుకూం జారీ చేయడం అక్కడ ఉన్న వారిని ఆశ్చర్యానికి గురిచేసింది.



జోనల్ కమిషనర్‌కు కేంద్ర ప్రభుత్వ అధికారిక లేఖను అందజేస్తున్న బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్

క్రీడా పోటీలకు జోనల్ కమిషనర్‌కు ఆహ్వానం

హైదర్‌నగర్, డిసెంబరు19 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి నెహ్రూయువ కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 21న ఆల్విన్‌కాలనీ టీకే మైదానంలో నిర్వహించనున్న క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా రావాలని కేంద్రప్రభుత్వ అధికారిక లేఖను ఎన్‌కే సభ్యులు, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్‌కు అందించారు. ఈ సందర్భంగా కుమార్‌యాదవ్ మాట్లాడుతూ బాలలకు వాలీబాల్, బాలికలకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని యువత క్రీడల్లో పాల్గొన్నాలని కోరారు.



కేపీహెచ్‌బీ డివిజన్ తొలి కార్పొరేటర్ దండమూడి శోభనాద్రి జయంతిని పురస్కరించుకొని గురువారం జేఎన్‌టీయూ సర్కిల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మందలపు సాయిబాబు చౌదరి, అట్లూరి దీపక్ తదితరులు - కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి)

రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం సైనిక్‌పురిలోని కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ పర్యటించనున్న సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10గంటల నుంచి 12.30 గంటల వరకు కుషాయిగూడ, మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని తెలిపారు. ఆయా రూట్లలో ప్రయాణించే వాహనదారులు ఈ అంక్షలను గుర్తించి ప్రత్యామ్నాయమార్గాల్లో ప్రయాణించి, రద్దీని నివారించాలని కోరారు.



ఎంపికైన ఎన్‌సీసీ కేడెట్స్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

రిపబ్లిక్ డే పరేడ్ 2025కు ఎన్‌సీసీ కేడెట్స్

పంజాగుట్ట, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం దేశ రాజధానిలో జరిగే పరేడ్‌కు ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్న ఎన్‌సీసీ కేడెట్స్ హెచ్.విష్ణువర్ధన్, ఎస్.మహేష్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్ర కుమార్, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ రవీందర్‌రెడ్డి, కళాశాల ఎన్‌సీసీ అధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్, అధ్యాపకులు అభినందించారు.

బెదిరింపులకు పాల్పడుతున్న ఇద్దరు రిపోర్టర్ల పై కేసు

హైదర్‌నగర్, డిసెంబరు19 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ దారుల వద్దకు వెళ్లి లక్షల్లో డబ్బులు ఇవ్వాలని లేకుంటే మీ ఇళ్లు కూల్చివేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్న ఇద్దరు రిపోర్టర్లపై కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేశారు. కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం... కూకట్‌పల్లి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నిర్మిస్తున్న నిర్మాణాల వద్దకు రిపోర్టర్లమంటూ వెళ్లి జంగాల నాగార్జున, బత్తిన సుమన్‌గౌడ్ లక్షల్లో డబ్బులు ఇవ్వాలని లేకపోతే ఫిర్యాదు చేసి భవనం కూల్చివేయిస్తామని బెదిరిస్తున్నారు. భవనాలను ఫొటోలు తీసి జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేయడం వారు స్పందించక పోతే హైకోర్టులో కేసు వేసి కూల్చివేయిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. గతంలో ఇదేవిధంగా పలు నిర్మాణాలు కూల్చివేయించామని, అడిగినంత ఇవ్వకుంటే మీ భవనాలపై కేసువేసి కూలగొట్టిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ మేరకు పవన్‌కుమార్ అనే నిర్మాణ దారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

భూగర్భ డ్రైనేజీ సమస్యను వేగంగా పరిష్కరించాలి: కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి



డ్రైనేజీ సమస్యపై అధికారులు, స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

గచ్చిబౌలి, డిసెంబరు19 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్లలోని హుడా కాలనీలో భూగర్భ డ్రైనేజీ ఓవర్‌ఫ్లో సమస్య, డ్రైనేజీ ఔట్‌లెట్ సమస్యను గురువారం కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పెరుగుతున్న జనాభా దృష్ట్యా భూగర్భ డ్రైనేజీ పైపలైన్ లెవల్స్ అనుసంధానం చేస్తూ ఒక కాలనీ నుంచి మరో కాలనీకి మధ్య ఇబ్బందులు తలెత్తకుండా పనులు పూర్తిచేయాలని సూచించారు. ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో నల్లగండ్ల హుడాకాలనీ అధ్యక్షుడు జలేందర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు, స్థానికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మియాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే



ఇందిరమ్మ ఇళ్లసర్వేను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్, డిసెంబరు19 (ఆంధ్రజ్యోతి): ఇండ్లులేని ప్రతి పేదవారి కోసం నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే గురువారం మియాపూర్ డివిజన్ ఎంఎనగర్, బాలాజీనగర్ కాలనీలో నిర్వహించారు. సర్వేను స్థానిక కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, పేదవారు కన్న కల ఇందిరమ్మ ఇల్లు అని, పేదవారికి భారం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారి సొంత ఇంటి కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ అధికారులు వెళ్లి ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నారని, ఎవరైతే సొంత స్థలంలో ఉంటారో వారి ఇంటి ఫొటోతీసి యాప్‌లో నమోదు చేసి ఇందిరమ్మ ఇంటికి మొదటి విడతగా లక్ష రూపాయలు అందజేస్తారని తెలిపారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా అధికారులు సర్వేను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఏ దశలోను లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి దుర్గప్రసాద్, వార్డు ఆఫీసర్ కృష్ణ, బిల్ కలెక్టర్ రాజు, సీఓ లక్ష్మి, స్థానిక నాయకులు ప్రతాప్‌రెడ్డి, చంద్రిక ప్రసాద్, రవిగౌడ్, శివముదిరాజ్, నరేష్‌నాయక్, బోయపాండు, మనోజ్, చందుముదిరాజ్ పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న పాస్టర్లు, చిత్రంలో కార్పొరేటర్

హైదర్‌నగర్, డిసెంబరు19 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని భూదేవిహిల్స్‌లో ఫ్రెండ్లీ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్, షాలేం ఇవాంజికల్ చర్చి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పాస్టర్స్ సామ్ జాషువ, ఎంఎం సురేష్, రవిబాబు, సుమన్, జయరాజు, ప్రభుదాస్, అండ్రుస్‌కుమార్, జాన్ విల్సన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పాస్టర్లు

పాస్టర్లకు క్రిస్మస్ కానుకలు

క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ డివిజన్ పరిధిలో ఉన్న పాస్టలందరికి నూతన వస్త్రాలను అందించారు. అందరు సోదర భావంతో కలిసి పండుగ సంతోషంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో పాస్టర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

భాగ్యనగర్ సెంట్రల్ చర్చిలో...

హైదర్‌నగర్ కూకట్‌పల్లిలోని భాగ్యనగర్ సెంట్రల్ చర్చిలో పది రోజుల పాటు క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నారు. బిసిసి ఫెస్ట్-2024 పేరుతో జరుగుతున్న ఉత్సవాల్లో పాస్టర్ రెవరెండ్ డేవిడ్ ప్రశాంత్ పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలపించిన ప్రత్యేక క్రిస్మస్ గీతాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బీసీసీ మినిస్ట్రీస్ అధ్యక్షులు, సంఘ కాపరి డాక్టర్ విప్పర్తి, నిర్మల సామ్‌బాబు, జాలీసామ్, జిన్నీసామ్ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య



కారులో ఆత్మహత్యకు పాల్పడిన ఉమాశ్రీ

వనస్థలిపురం, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): అనారోగ్య సమస్యలతో కారులో పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇంజాపూర్‌లో రాజశ్రీ ఎన్‌క్లేవ్‌కు చెందిన రామకృష్ణారెడ్డి, ఉమాశ్రీ దంపతులు నివాసం ఉంటున్నారు. ఇటీవల ఉమాశ్రీకి చికున్‌గున్య వ్యాధి రావడంతో అనారోగ్యానికి గురైంది. దీంతో ఎంతకీ ఆరోగ్యం కుదుటపడకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఉమాశ్రీ బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూలేని సమయంలో తమ కారులో కూర్చొని రెండు పురుగుల మందు బాటిల్స్‌ను తాగి ఆత్మహత్యకు పాల్పడింది. కొద్ది సేపటి తర్వాత గుర్తించిన ఉమాశ్రీ సోదరుడు ఆమెను వనస్థలిపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



నిందితులతోపాటు స్వాధీనం చేసుకన్న సామగ్రితో ఎక్సైజ్ అధికారులు

కొకైన్ విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): షార్ట్‌ఫిల్మ్ ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తూ, అదనపు ఆదాయం కోసం డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ బృందం అరెస్ట్ చేసింది. అధిక సంపాదన కోసం షార్ట్‌ఫిల్మ్ ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తున్న క్రాంతి, అతడి స్నేహితుడు హజార్ కొంతకాలంగా నగరంలో డ్రగ్స్ విక్రయాలు చేస్తున్నారు. వీరు గోవా వెళ్లి అక్కడ డ్రగ్ పడ్లర్ నుంచి గ్రామ్ కొకైన్ రూ.6 వేలకు కొని, నగరానికి తీసుకొస్తున్నారు. అవసరమైన వారికి గ్రాము కొకైన్ రూ.14 వేలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. వీరి దందాపై పక్కా సమాచారమందుకున్న ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ బృందాలు జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 7 వద్ద నిఘా పెట్టారు. డ్రగ్స్ విక్రయించేందుకు స్కూటీలపై వచ్చిన క్రాంతి, హజారేను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 11.5 గ్రాముల కొకైన్, రెండు స్కూటీలు, 2 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కొకైన్ విక్రేతలను అరెస్ట్‌చేసిన ఎస్‌టీఎఫ్ బృందాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్‌రెడ్డి అభినందించారు.



వేదికపై గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కార్డినల్ పూల ఆంథోని తదితరులు

దేశాభివృద్ధిలో ఆర్థిక వ్యవస్థ ప్రధానం

- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

రెజిమెంటల్‌బజార్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): భారత దేశాభివృద్ధిలో ఆర్థిక వ్యవస్థ ఒక భాగం మాత్రమే కాదని.. ప్రధానమని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గురువారం సికింద్రాబాద్ సెయింట్ మేరీస్ సెంటినరీ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో రెండు రోజుల జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ ఫెస్ట్ ఎంప్రెసాను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. దేశంలో భిన్న మతాలు, ప్రాంతాలు, భాషలు ఉన్నప్పటికీ మనమంతా భారత దేశ పౌరులమని అన్నారు. పురోగతి సాధించడం అంటే బ్యాంకు బాలెన్స్ కాదని, మానసిక పురోగతి సాధించాలని అన్నారు. అన్ని జీవులకు శిక్షణ ఇస్తే సరిపోతుందని కానీ, మానవులకు శిక్షణతో పాటు చదువు కూడా అందించాలన్నారు. చదువు అనేది కేవలం పుస్తకం నుంచి మాత్రమే కాకుండా సమాజం నుంచి నేర్చుకోవాలన్నారు. సమగ్ర విద్య అనేది కంప్యూటర్, బుక్స్ నుంచి రాదని విద్యా సంస్థలు అందించాలని అన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి చెప్పినట్లు మానవులు అంతరిక్షంలోకి పోతున్నారు కానీ ఎలా జీవించాలో నేర్చుకోవాలని అన్నారు. చదువుకున్న వ్యక్తి ఎక్కడైనా గౌరవించబడ తాడని అన్నారు. హైదరాబాద్ ఆర్చ్ బిషప్ అండ్ హైదరాబాద్ ఆర్చ్ డయోసిస్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పూల ఆంథోనీ మాట్లాడుతూ.. తమ విద్య సంస్థల్లో పేద విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్, ఉచిత విద్య, ఫీజులో రాయితీ ఇచ్చి ప్రోత్సహిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో హెచ్ఏఈఎస్ వైస్ చైర్మన్ ఎరువా బాలశౌరి, డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ ఆంథోనీ వినయ్, ఓయూ మేనేజ్ మెంట్ కాలేజ్ డీన్ ప్రొఫెసర్ శ్రీరాములు, ప్రొఫెసర్ చేతన్ శ్రీవాస్తవ, విద్యాసాగర్, మిన్నీ మాథ్యూ, మాథ్యూసి కున్నుమ్మల్ పాల్గొన్నారు.



అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

- అంబేడ్కర్‌పై వ్యాఖ్యలకు కాంగ్రెస్ నిరసన

మియాపూర్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శమని కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు గురువారం చందానగర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంబీజీ చైర్మన్ జైపాల్, దళిత సంఘాల నాయకులతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుసంస్కృతిని అమలుచేసేందుకు సంఘ్ పరివార్ కుట్రలో భాగంగా బీజేపీ వ్యాఖ్యలు ఉన్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సయ్యద్‌గౌస్, మన్నేపల్లి సాంబశివరావు, అలీ, శేఖర్‌రెడ్డి, రాజు, సూరిరాథోడ్, సుధాకర్, కృష్ణ, మధు, రాజేష్, రాముగౌడ్, యాదయ్య, అక్బర్, హనీఫ్, పద్మరావు, సద్దిక, శివకుమార్, నర్సింగ్‌రావు, పార్వతి, శాంత తదితరులు పాల్గొన్నారు.



ఎల్లమ్మబండలో దోమల మందు పిచికారి చేస్తున్న సిబ్బంది

ఎల్లమ్మబండలో దోమల మందు పిచికారి

హైదర్‌నగర్, డిసెంబరు19(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలో కూకట్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం ఎంటమాలాజీ సూపర్‌వైజర్ నరసింహులు, సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి దోమల మందు పిచికారి చేశారు. ఎల్లమ్మబండ కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి తనిఖీ చేసి నీటి నిల్వలను తొలగించారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంటమాలజీ సిబ్బంది. కాలనీ వాసులు పాల్గొన్నారు.